మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి ఆశ్రితారెడ్డి

ఆరోగ్య మహిళ వైద్య శిబిరానికి విశేష స్పందన

నూతనకల్; డిసెంబర్ 5 : రాష్ట్ర ప్రభు త్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య శిబిరం చేపట్టారు. మండలం కేంద్రంతో పాటు పలు గ్రామాల నుంచి మహిళలు తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం 19 మంది మహిళల నుంచి రక్త నమూనాలను సేక రించి పరీక్షలు నిర్వహించినట్లు మండల వైద్యాధి కారి ఆశ్రితారెడ్డి తెలిపారు. అనుమానం ఉన్న 9 మంది శ్యాంపిల్స్‌ను జిల్లా కేంద్రంలోని టీ హబ్‌కు పంపించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తారమ్మ, వెంకట్‌రెడ్డి, ఆనంద్, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

ఆస్పత్రిలో బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ కార్యకర్తకు నాయకుల పరామర్శ

మద్దిరాల, డిసెంబర్ 5 : మండలంలోని రెడ్డిగూడేనికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారెల్లి యాకయ్య సతీమణి స్వప్న రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్ప త్రిలో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న రైతుబంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి మంగళవారం ఆస్పత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. స్వప్న ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు మెరు గైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

నూతనకల్, డిసెంబర్ 5 : మండలకేంద్రంలో సీజ నల్ వ్యాధుల నివారణకు గ్రామ పంచాయతీ తరపున ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నట్లు సర్పంచ్ తీగల కరు ణాశ్రీగిరిధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం గ్రామంలోని ఎస్సీ కాలనీ, ప్రధాన వీధుల్లో దోమల నివారణకు సిబ్బందితో ఫాగింగ్ నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ అపరిశుభ్రత, మురుగు పేరుకు పోవడం వల్లే దోమలు వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమల నివారణ కోసం పూల కుండీలు, పాత టైర్లు, సిమెంట్ ట్యాంకులు, డ్రమ్ముల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండ కుండా చూసుకోవాలన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మోత్కూరు, డిసెంబర్ 5 : మండలంలోని పాటిమ ట్లలో రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు ఉద య్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్య క్షుడు మనోజ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చలితీవ్రత పెరగడంతో వృద్ధులు ఇబ్బంది పడొద్దనే దుప్ప ట్లు పంపిణీ చేసినట్లు తెలి పారు. కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షుడు రాచకొండ కనకయ్య, మల్లయ్య, వెంకటేశ్, రాజు, రేగటి నర్సయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు అందిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

3.75 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

- కొనుగోలు కేంద్రాల్లో మరో 25వేల క్వింటాళ్లు
- కొనుగోలు చేసిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు

అర్వపల్లి ఐకేపీ కేంద్రంలో ఉన్న ధాన్యపు రాశులు

అర్వపల్లి, డిసెంబర్ 5 : మండలంలో కాళే శ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు పారు తుండడంతో సాగునీరు పుష్కలంగా అంది రైతులు దండిగా వరిసాగు చేపట్టారు. దాంతో ప్రస్తుతం ఏ ఊర్లో చూసినా ధాన్యం రాశులతో కళకళలాడున్నాయి. వాన కాలం సీజన్‌లో దాదాపు 4 లక్షల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చి నట్లు వ్యవసాయ అధికా రులు చెబుతున్నారు. ఎన్నికలు ఉన్నా రైతు లకు ఇబ్బంది కలుగ కుండా అధికారులు మండల వ్యాప్తంగా 21 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు 3.75 లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నారు. ఇంకా 25 వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉంది. గతంలో గోదావరి జలాలు రాక ముందుకు మండ లంలో 7వేల ఎకరాల్లో మాత్రమే వరిసాగు కాగా ఇప్పుడు 19వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తు న్నారు.

బొల్లంపల్లి ఐకేపీ కేంద్రంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను లారీల్లో లోడ్ చేస్తున్న హమాలీలు

రైతులు అప్రమత్తంగా ఉండాలి

త్రిపురారం, డిసెంబర్ 5: తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మూడు రోజుల పాటు రైతులు అప్రమత్తంగా ఉండాలని కంపసాగర్ కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఇప్పటికే వరి కోతలు కోసినన రైతులు ధాన్యాన్ని ఎత్తుగా ఉన్న ప్రదేశంలో నిల్వ ఉంచాలని, ఎకరం కుప్పకు 40 కిలోల కల్లుఉ ప్పును కుప్పపై చల్లి టార్పాలిన్ పట్టాను కప్పి ఉంచుకోవాలని సూచించారు. ధాన్యాన్ని మార్కెట్‌యార్డులకు తరలించడాన్ని వర్షాలు తగ్గేవరకు వాయిదా వేసు కోవాలని, గింజలు మొలకెత్తకుండా ఉండేందుకు 50 గ్రాముల ఉప్పును ఒక లీటర్ నీటికి కలిపి తడిసిన వరి కంకులపై పిచికారీ చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షం నీటితో రైతులు నారుమడులు తయారు చేసుకోవ చ్చని తెలిపారు. మూడు రోజులపాటు ఎప్పటికప్పుడు పంటను పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. అవసరమైతే వ్యవసాయ అధికారులను సంప్రదించా లని సూచించారు.

ఘనంగా అనగాష్టమి వ్రతం

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 5 : పట్టణ శివారు రైల్వేస్టేషన్ కాలనీలోని సాయిదత్త ఆశ్రమంలో మంగళవారం అనగాష్టమి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేం దర్ అఖండ జ్యోతిని వెలిగించి వ్రతాన్ని ప్రారంభించారు. గురు స్వామి జానకి రాముడు పర్యవేక్షణలో సామూహికంగా వ్రతాన్ని నిర్వహించారు. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సోమయ్య, మట్టయ్య, అంజిబాబు, శ్రీనివాస్‌బాబు పాల్గొన్నారు.

ప్రైజ్‌మనీ అందుకుంటున్న విద్యార్థులు

జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో కోదాడ విద్యార్థుల ప్రతిభ

కోదాడరూరల్, డిసెంబర్ 5: కార్గిల్ విజయోత్సవాల సందర్భంగా జాతీయ స్థాయిలో ఢిల్లీలో 'బాటిల్ ఆఫ్ మైండ్స్' పేరుతో నిర్వహించిన క్విజ్ పోటీల్లో కోదాడకు చెందిన తేజ విద్యాలయ విద్యార్థులు తమ ప్రతి భను కనబరిచారు. ఈ పోటీలలో దేశ వ్యాప్తంగా 32,441 పాఠశాలలు పోటీపడుతుండగా సోమవారం నిర్వహించిన ఫైనల్ పోటీల్లో తేజ పాఠ శాల విద్యార్థులు 6వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఆర్మీ వైఫ్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షురాలు ప్రేరణపాండే రూ.2,90,000 వేల చెక్కుతో పాటు, 5 ట్యాబ్‌లు, సర్టిఫికెట్లు అందించినట్లు తెలిపారు.

నేలను సంరక్షించుకోవాలి

- కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు

మాట్లాడుతున్న కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్‌రావు

త్రిపురారం, డిసెంబర్ 5: నేలను సంర క్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని కంపసా గర్ కేవీకే ఆధ్వర్యంలో ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. త్రిపురారం మోడల్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్ర మంలో ఆయన పాల్గొని మాట్లా డారు. తగ్గిపోతున్న సాగు నీటి వనరు లను ఎలా కాపాడుకోవాలో వివరించారు. అలాగే మృత్తికా దినోత్సవం ప్రాధాన్యతను తెలియజే శారు. నేలను సంరక్షించుకోవడంలో రైతులు ఆచ రించాల్సి పద్ధతులు, పాటించాల్సిన విషయాలు తెలిపారు. విద్యార్థులు రాబోయే రోజుల్లో నేల పరి రక్షించకపోతే కలుషితమైన నీరు, గాలి, ఆహారం తయారవుతుందన్నారు. ఈ విషయాలను అంద రికీ చేరవేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల, కేవీకే శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, రాము లమ్మ, పల్లవి, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా ర్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జర్కిన్లు అందజేత

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 5 : మండ లంలోని జప్తివీరప్పగూడెం ప్రాథమిక పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులకు స్కూల్ హెచ్ఎం అల్లం అనంతరెడ్డి రూ.15 వేలు విలువ చేసే జర్కి న్లను అందించారు. మంగళవారం వాటిని ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు క్రీడా దుస్తులను బహూకరించిన హెచ్ఎంను ఆమె అభినందిం చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పేలప్రోలు తిరుపతమ్మ, ఎంఈఓ మాలోతు బాలాజీనా యక్, ఉపాధ్యాయులు శ్రవణ్, వెంకన్న, వెంకటే శ్వర్లు, యాదగిరి పాల్గొన్నారు.

విద్యార్థులకు జర్కిన్లు అందిస్తున్న ఎంపీపీ సరళాహన్మంతరెడ్డి